# రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం

(Rajiv Gandhi University of Knowledge Technologies)

వింధ్య , సి -4, ఐఐఐటి క్యాంపస్, గచ్చిబౌలి , హైదరాబాద్ – 500032

**6 - సంవత్సరాల సమీకృత B Tech కోర్సు లో ప్రవేశ విధానం**

**ఆర్.జి.యు.కె.టి దరఖాస్తులను స్వీకరించే చివరి తేది 25.07.2011 (8.00 PM)**

**దరఖాస్తు చేసుకునే విధానం :**

అభ్యర్థులు ఆన్ లైన్ విధానం ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. RGUKT వెబ్ సైటు ద్వారా లేదా AP ఆన్ లైను సర్వీసు ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఆన్ లైన్ లో RGUKT వెబ్ సైట్ ద్వారా దరఖాస్తును సమర్పించడం:**

1. ఆన్ లైన్ దరఖాస్తు ఆర్.జి.యు.కే.టి వెబ్ సైటు www.admissions2011.rgukt.in లో ఉంది. ప్రవేశ విధానం సూచనలు, మరియు దరఖాస్తు నమూనా, కూడా ఉన్నాయి. అభ్యర్థులు దరఖాస్తు ను నింపేటప్పుడు ప్రతి item వద్దా సూచనలను జాగ్రత్తగా చదువుకోవాలి. అన్ని వివరాలూ www.rgukt.in వెబ్ సైటులో కూడా ఉన్నాయి.
2. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయడానికి రిజిస్ట్రేషన్ ఫీజు కొరకై 100/- రూపాయల క్రాస్డ్ డి.డి ని, రిజిస్ట్రార్ ఆర్.జి.యు.కే.టి పేరుమీద హైదరాబాదు లో చెల్లించే విధంగా ఏ జాతీయ బ్యాంకులోనైనా తీసుకోవాలి.

3. అభ్యర్థి 'Application for Andhra Pradesh Students' మీద క్లిక్ చేసినప్పుడు అభ్యర్థి యొక్క స్కూల్ బోర్డ్, హాల్ టికెట్ పుట్టిన తేది వివరాలడుగుతూ ఒక విండో వస్తుంది. వాటిని సరిగ్గా నింపి 'submit' ని క్లిక్ చేస్తే SSC/CBSE/ICSE బోర్డునుంచి గ్రహించిన అభ్యర్థి కి చెందిన కొన్ని వివరాలు స్క్రీన్ మీద వస్తాయి. అవి సరిగ్గా ఉంటే 'Yes' ని క్లిక్ చేసి ముందుకు వెళ్ళాలి.
4. ఒకవేళ ఏదైనా వివరాలు తప్పుగా ఉంటే 'NO' ని క్లిక్ చేయాలి. అప్పుడు ఒక బాక్స్ వస్తుంది. దాని ద్వారా ఏవి సరిగ్గా వచ్చాయో, ఏవి తప్పుగా వచ్చాయో తెలియబరచండి. ఇది కేవలం సమాచారం కొరకే. ఏదైనా తప్పులుంటే మీరు సరియైన సమాచారాన్ని నిరూపణ పత్రాలతో సహా (ఆన్ లైన్ దరఖాస్తు ప్రింటవుట్ తో పాటు గా) RGUKTకి సబ్మిట్ చేయాలి.
5. స్క్రీన్ కి కుడివైపున అప్లికేషన్ నింపడానికి ప్రతి అంశానికి సంబంధించిన సూచనలు (guidelines) వస్తాయి. ఆ అంశాన్ని నింపడంలో వాటిని పాటించండి.
6. ఆర్.జి.యు.కే.టి వెబ్ సైటు www.admissions2011.rgukt.in లో ఆన్ లైన్ లో దరఖాస్తు పత్రాన్ని అన్ని విధాల పూర్తి చేసి (డిడి నంబరుతో సహా) ఆన్ లైన్ లోనే సబ్ మిట్ చేయాలి.
7. ఆన్ లైన్ లో దరఖాస్తు ఫారాన్ని సబ్ మిట్ చేసిన వెంటనే అభ్యర్థి 'నింపిన దరఖాస్తు ఫారం' ప్రింటవుట్ని తీసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ మీద సంతకం చేసి, Rs.100/- ఒరిజినల్ డి.డి తోను, సర్టిఫికేటు కాపీలతోను (క్రింది జాబితాలో ఉన్నట్లు), రిజిస్ట్రార్, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, వింధ్య సి-4, ఐ.ఐ.ఐ.టి క్యాంపస్, గచ్చిబౌలి. హైదరాబాదు-500032, అనే చిరునామాకు రిజిస్టర్ పోస్టులో అఖరు తేది లోపల పంపించాలి.

**AP ఆన్ లైన్ ద్వారా దరఖాస్తును సమర్పించడం:**

1. అభ్యర్థులు ఏ.పి ఆన్ లైన్ ఏ సెంటరు సేవలనైనా ఉపయోగించుకొని దరఖాస్తులను పంపించుకునే అవకాశం ఉంది. అభ్యర్థి AP ఆన్ లైన్ సెంటరులో 100/ - రూపాయలు + సర్వీసు చార్జి 15/- రూపాయలు చెల్లించి తన దరఖాస్తును పంపించవచ్చు. అందుకు ఏ.పి ఆన్ లైన్ సెంటరు వాళ్ళు రశీదు ఇస్తారు.
2. అభ్యర్థి నింపిన దరఖాస్తు ఫారం ప్రింటవుట్ని తీసుకొని, సంతకం చేసి, దానికి ఏ.పి ఆన్ లైన్ రశీదును, సర్టిఫికేట్ కాపీలను (క్రింది జాబితాలో ఉన్నట్లు) జతపరచి, రిజిస్ట్రార్, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, వింధ్య సి-4, ఐ.ఐ.ఐ.టి క్యాంపస్, గచ్చిబౌలి. హైదరాబాదు- 500032, అనే చిరునామాకు రిజిస్టర్ పోస్టులో అఖరు తేది లోపల పంపించాలి.

   ఏపి ఆన్ లైన్ సెంటర్ల జాబితా కొరకు ఇక్కడ క్లిక్ చేయండి:

   http://www.aponline.gov.in/frptool/DistrictWiseFranchiseeDetails.aspx

**సర్టిఫికేట్ల జాబితా:**

ఆన్ లైనులో సబ్ మిట్ చేసిన ప్రింటవుట్ని దరఖాస్తుతో పాటు క్రింద తెలుపబడిన సర్టిఫికేటు /ధ్రువీకరణ పత్రాల కాపీలు పంపించాలి.

i. Registrar, RGUKT పేరుమీద హైదరాబాదులో చెల్లించే విధంగా తీసుకోబడిన Rs.100/-ల క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్టు లేదా ఏ.పి. ఆన్ లైను సర్వీసెస్ ఇష్యూ చేసిన రశీదు.

ii. 10 వ తరగతి హాల్ టిక్కెట్టు (ఎస్.ఎస్.సి/సి.బి.ఎస్. ఇ./ఐ.సి.ఎస్.ఇ/ ఎన్. ఐ. ఒ. ఎస్.)

iii. 10వ తరగతి మార్కుల సర్టిఫికేటు (ఎస్. ఎస్. సి./ సి. బి. ఎస్. ఇ. / ఐ. సి. ఎస్. ఇ./ ఎన్. ఐ. ఒ. ఎస్.)

iv. స్టడీ సర్టిఫికేటు; 4 నుండి 10 వ తరగతి వరకు లేదా స్థానిక ధృవీకరణ పత్రం లోకల్ క్యాటగిరీలో (AU/OU/SVU ప్రాంతాలు) క్లెయిం చేయదలచినవారు. (వివరాలకు చూడండి అనుబంధం-II/III)

v. స్థానిక ధృవీకరణ పత్రం/ తల్లిదండ్రుల సర్వీసు సర్టిఫికేటు, నాన్ లోకల్ క్యాటగిరీలో క్లెయిమ్ చేయదలచినవారు. (వివరాలకు చూడండి అనుబంధం-IV).

vi. సూచించబడిన నమూనా ప్రకారం కులం / కమ్యూనిటీ ధృవీకరణ పత్రం SC/ST/BC/ ఈ రిజర్వేషన్ క్యాటగిరీ లలో దేనిలోనైనా క్లెయిం చేయదలచిన వారు. (వివరాలకు చూడండి అనుబంధం-V).

vii సూచించబడిన నమూనా ప్రకారం PH సర్టిఫికేటు, వికలాంగులు క్యాటగిరీలో క్లెయిం చేయదలచిన వారు. (వివరాలకు చూడండి అనుబంధం-VI).

viii. సూచించబడిన నమూనా ప్రకారం CAP సర్టిఫికేటు, సైనికోద్యోగుల పిల్లలు క్యాటగిరీలో క్లెయిం చేయదలచిన వారు. (వివరాలకు చూడండి అనుబంధం-VII).

ix. NCC సర్టిఫికేటు ఈ క్యాటగిరీలో క్లెయిం చేయదలచిన వారు. (వివరాలకు చూడండి అనుబంధం-VIII).

x. అంతర్ జిల్లా లేక అంతకు పై స్థాయి Sports సర్టిఫికేటు ఈ క్యాటగిరీలో క్లెయిం చేయదలచిన వారు. (వివరాలకు చూడండి అనుబంధం-VIII).

**ఆర్.జి.యు.కె.టి దరఖాస్తులను స్వీకరించే చివరి తేది 25.07.2011**

**ప్రవేశ విధానం :**

ప్రభుత్వ లేఖ నెం.7917/EC.2/2011-3 తే. 05.07.2011 ప్రకారం 6 సంవత్సరాల సమీకృత బి.టెక్. కోర్సులో 2011 -2012 సంవత్సరానికిగాను మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు జిల్లా పరిషద్, మునిసిపల్ పాఠశాలలతో సహా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు వారి పదవ

తరగతి మొత్తం మార్కులకు అదనంగా 4% శాతం మార్కులను 'డిప్రవేషన్ స్కోరు' కింద కలపడం జరుగుతుంది.

గౌరవనీయులైన ఏ.పి. హైకోర్టు వారు WP 16657/2010 లో ఇచ్చిన జడ్జ్ మెంట్, సుప్రీం కోర్టు లో పెండింగు లో ఉన్న SLP లకనుగుణంగా Provisions of AP Educational Institutions (Regulation of Admissions) Order, 1974 (ప్రెసిడెన్షియల్ ఆర్డరు అనబడే ప్రభుత్వ ఉత్తర్వు నెం.646 తే.10.7.1979) ను అనుసరించి సీట్ల పంపిణీ జరుగుతుంది.

**1. అర్హత:**

2011 లో నిర్వహించబడిన ఎస్.ఎస్.సి (10 వ తరగతి) లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన తత్సమానమైన (సి. బి. ఎస్. ఇ. / ఐ. సి. ఎస్. ఇ./ ఎన్. ఐ. ఒ. ఎస్.) పరీక్షలో అభ్యర్థి ప్రథమ ప్రయత్నంలో పాసై ఉండాలి.

a) అభ్యర్థికి 31-12-2011 నాటికి 18 సంవత్సరాలు పూర్తై ఉండకూడదు. (SC/ST క్యాటగిరీ విద్యార్థులకు 21 సంవత్సరాలు).

b) అభ్యర్థులు ఆన్ లైనులో సూచించిన దరఖాస్తు పత్రం ద్వారా ప్రవేశానికి ఆఖరు తేది నాటికి గాని అంతకుముందుగాగాని అప్లయి చేసి ఉండాలి. అప్లయి చేసిన తరువాత సర్టిఫికెట్లతో జతపరచి పంపిన ఆన్ లైన్ అప్లికేషన్ ప్రింటవుట్ నిర్ణయించిన రిజిస్ట్రార్, ఆర్.జి.యు.కె.టి వారికి చేరి ఉండాలి.

c) ప్రెసిడెంట్ ఉత్తరువు 1974 ప్రకారం అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెంది ఉండాలి.

d) అంతర్జాతీయ విద్యార్థులు భారత జాతీయత / భారతీయ మూలం/ భారతీయ ఓవర్సీస్ సిటిజన్ కార్డు కలిగిన వారై ఉండాలి.

**2. రిజర్వేషను రూల్సు**

a) ప్రెసిడెంటు ఉత్తరువు 1974 ప్రకారం 85% సీట్లు ప్రాంతీయ విద్యార్థులకు రిజర్వు చేయబడ్డాయి. మిగిలిన 15% సీట్లు రిజర్వు చేయబడనివి(ఓపెన్). (అనుబంధం-1 చూడండి).

b) ఆర్.జి.యు.కే.టి రాష్ట్ర వ్యాప్త సంస్థ. కాబట్టి ప్రాంతీయవిద్యార్థులకు కేటాయించిన సీట్లు (మొత్తం సీట్లలో 85%) రాష్ట్రానికి సంబంధించిన మూడుప్రాంతాలకు అంటే ఆంధ్రాయూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతాలకు 42:36:22 నిష్పత్తిలో పంచబడతాయి.

c) రిజర్వేషను రూల్సు ప్రాంతీయ, ఓపెన్ విభాగాలకు రెండింటికీ వర్తిస్తాయి. రిజర్వేషన్లు లోకల్ అభ్యర్థులకు ప్రాంతీయ స్థాయిలో ఉంటాయి.

d) వివిధ క్యాటగిరీలవారికి రిజర్వేషను సీట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులను అనుసరించి ఈ విధంగా ఉంటాయి.

i. కమ్యూనిటి ప్రాతిపదికన సీట్ల రిజర్వేషన్: SC- 15%, ST- 6%, BC-A 7%, BC-B 10%, BC-C 1%, BC-D 7%, BC-E 4% లోకల్, మరియు ఓపెన్ విభాగాలకు రెండింటికీ ఉంటాయి.

ii. ప్రత్యేక క్యాటగిరీలకు సీట్ల రిజర్వేషన్: వికలాంగులు (PH) -3%, సైనికోద్యోగుల పిల్లలు (CAP) – 2%, NCC – 1%, స్పోర్ట్స్ – **0.5%**, ఈ రిజర్వేషన్లు లోకల్, మరియు ఓపెన్ విభాగాలకు రెండింటికీ సమాంతర పద్ధతిలో ఉంటాయి.

iii. PH, CAP ల విషయంలో సంబంధిత డిస్ట్రిక్ట్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికేట్లు మాత్రమే అనుమతించబడతాయి. ఈ కోర్సులన్ని సహజంగా సాంకేతికపరమైనవి కాబట్టి వీటికి తగిన అవయవ నిర్మాణం కూడ అవసరమౌతుంది. అందువల్ల ఈ కోర్సులు నేర్చుకోవడానికి సరిపోని అభ్యర్థుల ప్రవేశాన్ని తిరస్కరించే అధికారం ఆర్.జి.యూ.కే.టి వారికి ఉంది.

పై క్యాటగిరీలన్నిటికి నమూనా పత్రాలు అనుబంధములలో ఇవ్వబడి ఉన్నాయి.

iv. మహిళా అభ్యర్థుల కొరకు సమాంతర పద్ధతిలో 33 1/3% సీట్లు ప్రతి క్యాటగిరీలోను (OC/SC/ST/BC/ప్రత్యేకక్యాటగిరీలు) కేటాయిస్తారు.

**ఎంపిక విధానం**

a) 2011 లో జరిగిన SSC లేదా దానికి సమానమైన పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా అన్ని కేటగిరీలలోనూ ఎంపిక జరుగును.

b) మెరిట్ లిస్టు తయారు చేసేటప్పుడు, ప్రభుత్వ లేఖ నెం.7917/EC.2/2011-3 తే.5.7.2011 ప్రకారం జిల్లా పరిషద్, మునిసిపల్ పాఠశాలల తో సహా ప్రభుత్వ పాఠశాలల లొ చదివిన విద్యార్థుల పదవ తరగతి మార్కులకు 'డిప్రవేషన్ స్కోరు' గా అదనంగా 4% మార్కులను కలుపుతారు.

c) ఎక్కడైనా సమానమైన పోటీ ఇద్దరు అభ్యర్థుల ప్రతిభలో కనిపించినపుడు వారిలో ఇంగ్లీషు మార్కులు అధికంగా కలిగిన అభ్యర్థిని ఎంపిక చేయడం జరుగుతుంది. ఇంకా పోటీ ఉన్నట్లయితే గణితంలో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు. ఇంగ్లీషు, గణితంలో కూడ సమానమైన పోటీ ఉన్నట్లయితే వయస్సులో పెద్ద అయిన అభ్యర్థిని ఎంపిక చేస్తారు.

**ఎంపికైన అభ్యర్థులకు సమాచారం:**

a) కౌన్సిలింగుకు ఎంపికైన అభ్యర్థులందరికి కాల్ లెటర్స్ వారు ఆన్ లైన్ దరఖాస్తు ఫారంలో ఇచ్చిన పోస్టల్ చిరునామాకు పంపించబడుతాయి. వీలైతే అభ్యర్థులకు e-mail మరియు SMS ద్వారా కూడా సమాచారం అందించబడుతుంది. కౌన్సిలింగుకు ఎంపికైన విద్యార్థుల జాబితా యూనివర్సిటీ వెబ్ సైటులో కూడా ఉంచబడుతుంది.

**కౌన్సిలింగు :**

a) కౌన్సిలింగుకు ఎంపికైన అభ్యర్థులు వారికి కేటాయించిన ఆర్.జి.యు.కె.టి. (బాసర/నూజివీడు/ఆర్.కె.వ్యాలి) ప్రాంగణాలకు దరఖాస్తు ఫారంలో పొందుపరచిన విధంగా ఒరిజినల్ సర్టిఫికేట్లను/ డాక్యుమెంట్లను తీసుకొని వ్యక్తిగతంగా హాజరు కావాలి.

b) ప్రత్యేక క్యాటగిరీకి చెందిన వికలాంగులు (PH), సైనికోద్యోగుల పిల్లలు (CAP), NCC, స్పోర్ట్స్ అభ్యర్థులు ఆర్.జి.యు.కే.టి క్యాంపస్ హైదరాబాదులో కౌన్సిలింగ్ మరియు ఎంపిక కొరకు హాజరు కావాలి.

**ప్రవేశం :**

a) కౌన్సిలింగ్ సర్టిఫికేట్ల / డాక్యుమెంట్ల తనిఖీ జరిగినంత మాత్రాన అభ్యర్థి ఎంపిక నిర్ధారించబడినట్లు కాదు. ఈ యూనివర్సిటీలో 6 సంవత్సరాల సమీకృత ఇంజనీరింగు కోర్సులో చేరటానికి దరఖాస్తు ఫారంలో పేర్కొన్నట్లుగా కౌన్సిలింగ్ సెంటరులో అభ్యర్థి సమర్పించిన ఒరిజినల్ సర్టిఫికేట్లు/ డాక్యుమెంట్లు సంతృప్తికరంగా ఉన్నట్లయితేనే ప్రవేశం లభిస్తుంది.

b) ప్రవేశం పొందిన విద్యార్థులను సంబంధిత ప్రాంగణాలకు merit- cum- preference పై అధారపడి కేటాయించడం జరుగుతుంది. ఈ కేటాయింపు విషయంలో యూనివర్సిటీదే చివరి నిర్ణయాధికారం.

c) 6 సంవత్సరాల సమీకృత ఇంజనీరింగు కోర్సులో అభ్యర్థి ప్రవేశించే సమయంలో సూచించబడిన ఫీజును చెల్లించి ప్రవేశాన్ని పొందాలి.

**రాష్ట్రేతర మరియు అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశం**

a) వైవిధ్యాన్ని పెంపొందించడానికి, ఉన్న సీట్లకు అదనంగా 5% సీట్లను ఇతర రాష్ట్రాలలోని పాఠశాలల్లో చదివిన విద్యార్థులతో సహా అంతర్జాతీయ విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది. ఇటువంటివారికి 10 వ తరగతిలో సాధించిన మార్కుల అధారంగా ప్రవేశం ఉంటుంది. అడ్మిషన్ పొందడానికి కనీసం 70% మార్కులు అవసరం. ఇతర రాష్ట్రాల విద్యార్థులు సంవత్సరానికి 1,36000/- రూపాయల ఫీజు చెల్లించాలి. ఇతర దేశాలు మరియు ఎన్.ఆర్.ఐ. విద్యార్థులు సంవత్సరానికి 3 లక్షల రూపాయలు ఫీజు చెల్లించాలి.

**b)** ఇతర రాష్ట్రాల విద్యార్థులు, ఇతర దేశాలు మరియు ఎన్.ఆర్.ఐ. విద్యార్థులు ఆర్.జి.యు.కె.టి వెబ్ సైట్ ద్వారానే అప్లయి చేయాలి.

**అనుబంధములు**

అనుబంధం -I ప్రవేశం కొరకు రిజర్వేషను రూల్సు

అనుబంధం -II ప్రాంతీయతా (లోకల్) ధృవీకరణకు స్టడీ సర్టిఫికేటు

అనుబంధం -III స్థానిక (లోకల్) ధృవీకరణకు రెసిడెన్స్ సర్టిఫికేటు

అనుబంధం -IV నాన్ లోకల్ ధృవీకరణకు సర్టిఫికేట్లు

అనుబంధం -V కమ్యూనిటీ, నేటివిటీ మరియు పుట్టిన తేది సర్టిఫికేట్లు

అనుబంధం -VI వికలాంగులైన అభ్యర్థులకు సంబంధించిన మెడికల్ సర్టిఫికేటు

అనుబంధం -VII సైనికోద్యోగుల పిల్లలు (CAP) క్యాటగిరిలో రిజర్వేషన్ పొందుటకు

అనుబంధం -VIII ఎన్.సి.సి. మరియు స్పోర్ట్సు & గేమ్సు లలో ప్రాధాన్యత

అనుబంధం - IX: సీట్ల కేటాయింపు పట్టిక